RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు


చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 99 పేజీలు : 6సోమవారం 09 సెప్టెంబర్ 2024

Digital Edition

## భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్ లు




**మన సాక్షి గొంతుక డెస్క్**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నందున ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అప్రమత్తం చేశారు. కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం.. ఆయా జిల్లాల్లో పరిస్థితులు, నమోదైన వర్షపాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధతను కలెక్టర్లు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో నమోదైన వర్షపాతాన్ని అంచనా వేసుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. ఆదివారం, సోమవారం కూడా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాల ప్రభావం కనిపిస్తోందన్నారు.ఏలేరు రిజర్వాయర్కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉన్నందున ప్రాజెక్టు స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల్లోకి వచ్చే ఇన్ఫ్లో, ఔట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకుని ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టాలన్నారు.పరిస్థితి తీవ్రతను బట్టి సహాయం కోసం సెంట్రల్ కంట్రోల్ టీమ్ను సంప్రదించాలన్నారు. ఏజెన్సీలో భారీ వర్షాలు, వాగులు వంకల పరిస్థితిపై అధికారులు నిరంతరం సమాచారం తెప్పించుకోవాలని సూచించారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తే ఒక జిల్లా నుంచి మరో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. వరద, భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్ లు పంపించాలని తెలిపారు. వాగులు, వంకలు దాటే సమయంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఆంక్షలు విధించాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి ప్రమాదం బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఈ నెల 20న కలెక్టరేట్ల ముట్టడికి ఆర్.కృష్ణయ్య డిమాండ్

**మన సాక్షి గొంతుక డెస్క్**



కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తక్షణమే కులగణన నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో తక్షణమే కులగణన నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీకి బహిరంగ లేఖ రాశారు.దేశవ్యాప్తంగా కులగణన చేపట్టి, విద్యా, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ లోక్సభపక్ష నేతగా రాహుల్గాంధీ నిత్యం డిమాండ్ చేస్తున్నారని ఆర్.కృష్ణయ్య ఆ లేఖలో వివరించారు. కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ ఊసే తీయడం లేదని, మాట్లాడటానికి ప్రయత్నిస్తుంటే అణచివేస్తుందని ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50 శాతం సీలింగ్ అని చెప్పి తప్పించుకునేందుకు వీలులేదని తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఆధ్వర్యంలో 20వ తేదీన అన్ని జిల్లా కలెక్టరేట్ల ముట్టడి నిర్వహించాలని పిలుపునిచ్చారు. అప్పటికీ స్పందించకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### తమిళనాడు సినీ నటుడు విజయ్ స్థాపించిన

## టీవీకే పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపు.

**మన సాక్షి గొంతుక డెస్క్**



తమిళ నటుడు విజయ్కు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్ చెప్పింది. విజయ్ రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కళగంను ఎన్నికల సంఘం అధికారికంగా గుర్తించింది.ఈ మేరకు తమిళగ వెట్రి కళగం పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళగ వెట్రి కళగం పార్టీకి ఎన్నికల సంఘం గుర్తింపుపై ఆ పార్టీ అధినేత విజయ్ సంతోషం వ్యక్తం చేశారు. తమ రాజకీయ పార్టీ చట్టపరమైన నమోదు కోసం చాలా రోజులుగా ఎదురుచూస్తున్నామని.. అయితే ఇప్పుడు ఈసీ నుంచి గుర్తింపు లభించిందని చెప్పారు. అయితే రాజకీయ పార్టీ గుర్తింపు కోసం తమిళగ వెట్రి కళగం ఈసీకి ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దరఖాస్తు చేయగా.. దాదాపు 7 నెలల తర్వాత గుర్తింపు లభించింది."తమిళగ వెట్రి కజగంను రాజకీయ పార్టీగా నమోదు చేయాలని మేము గత ఫిబ్రవరి 2వ తేదీన భారత ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేసుకున్నాము. మన దేశ ఎన్నికల సంఘం దీనిని చట్టబద్ధంగా పరిగణించి ఇప్పుడు మన పార్టీని రాజకీయ పార్టీగా నమోదు చేసి, రిజిస్టర్డ్ పార్టీగా ఎన్నికల రాజకీయాలలో పాల్గొనేందుకుఅనుమతించింది. దీన్ని మీకు తెలియజేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అని విజయ్ చెప్పారు. దీంతో తమకు మొదటి తలుపు తెరుచుకుందని విజయ్ అన్నారు. తమ పార్టీ మొదటి రాష్ట్ర స్థాయి సమావేశానికి సంబంధించి సన్నాహాలు జరుగుతున్నాయని.. త్వరలోనే ఇందుకు సంబంధించి ప్రకటన ఉంటుందని విజయ్ తెలిపారు. ఇక, విజయ్ గత నెలలో తన రాజకీయ పార్టీ తమిళగ వెట్రి కజగం జెండాను, గుర్తును ఆవిష్కరించిన సంగతి తెలిసిందే. విజయ్ పనైయూర్లోని పార్టీ కార్యాలయంలో జెండాను ఎగురవేసి.. తన పార్టీకి సంబంధించిన అధికారిక పాటను కూడా విడుదల చేశారు. రెండు రంగులు మెరూన్, పసుపుతో కూడిన జెండాలో రెండు వైపులా ఏనుగులు, మధ్యలో దిరిసెన పువ్వు గుర్తును ఉంచారు.

### జర్నలిస్టులు సమాజానికి

## చికిత్స చేసే డాక్టర్లు. జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

**మన సాక్షి గొంతుక డెస్క్**



జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించిందని తెలిపారు. ఆదివారం రవీంద్రభారతిలో జే.ఎన్. జే. హౌసింగ్ సొసైటీకి ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం సీఎం పాల్గొని లబ్దిదారులకు భూమి స్వాధీన పత్రాల అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడారు.జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు. వారి సంక్షేమం కోరుతూ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆనాడు వైఎస్సార్ నిర్ణయం తీసుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి శశబిషలు లేవు. మీ సమస్యకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోంది. వృత్తిపరమైన గౌరవాన్ని ఎవరూ పెంచరు. అది మనకు మనమే పెంచుకోవాలి. ప్రజాభిప్రాయం, జర్నలిస్టుల సూచనలతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఆనాడు రాజాకీయ పార్టీలు సిద్ధాంత భావజాల వ్యాప్తి కోసమే పత్రికలు ఏర్పాటు చేసుకునేవి. కానీ ఈరోజుల్లో ఉన్మాద ధోరణితో వ్యవహరించే పరిస్థితులు దాపురించాయి. కొందరు చేసే పనులతో జర్నలిస్టులందరికీ చెడ్డపేరు వస్తోంది. కొంతమంది జర్నలిస్టు పదం అర్థాన్నే మార్చేస్తున్నారు. అలాంటి వారిని నియంత్రించే బాధ్యత మీపైనే ఉంది.చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. భాష విషయంలోనూ కొన్ని పత్రికలు గీత దాటుతున్నాయి.ముఖ్యమంత్రివ్యవహరిస్తున్నారు.హెూదానూఅవమానపరిచేలా కేవలం రాజకీయ పార్టీల యజమానులను రక్షించేందుకే వారు ప్రాధాన్యతనిస్తున్నారు. అలాంటి వారిపై తీసుకునే చర్యలనునిజమైనజర్నలిస్టులు ఆపాదించుకోవద్దు. నిజమైన జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది. ఆరోగ్య భద్రత కార్డులు, అక్రిడేషన్ ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం మీడియా అకాడమీ కొత్త విధి విధానాలు తయారు చేయాలని ఆదేశిస్తున్నా.వాటికి కేబినెట్ ఆమోదం తెలిపే బాధ్యత మేం తీసుకుంటాం. తెలంగాణకు టూరిజం, ఎనర్జీ, స్పోర్ట్స్ పాలసీలు లేవు. గత పదేళ్లుగా తెలంగాణకు అసలు పాలసీలే లేవు. మేం మీలో ఒకరమే.. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత మాదే. మీడియా అకాడమీకి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి రూ.10కోట్లు ఇస్తున్నా. ఇళ్ల స్థలాల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దు. అర్హులైన వారిని ఫ్యూచర్ సిటీలో భాగస్వాములను చేస్తాం. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో మనందరం భాగస్వాములమవుదాం" అని అన్నారు.

## మున్నేరు వాగు తో వరద ముప్పు..

**మన సాక్షి గొంతుక డెస్క్**



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఖమ్మం జిల్లాకు బయల్దేరి వెళ్లారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో మున్నేరు వాగు పొంగి ప్రవహించే అవకాశం ఉండడంతో వరద ముప్పు పొంచి ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులకు సూచిస్తూ భట్టి విక్రమార్క ఖమ్మం బయలుదేరి వెళ్లారు.

ఇక జిల్లాలో 15 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. దీంతో మున్నేరు వాగుకి మరోసారి భారీగా వరద వచ్చే అవకాశం ఉందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారుల అందరిని అప్రమత్తం చేశారు. వరద ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జిల్లాలోని ఉన్నత స్థాయి అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించనున్నారు.వరద ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందని..వరద బాధితులు కష్టాల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను తప్పకుండా ఆదుకుంటుందని... క్షణాల్లో వచ్చిన భారీ వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని వెల్లడించారు.

## జగన్ పై ఏపీ హెూం మంత్రి అనిత ఆగ్రహం

**మన సాక్షి గొంతుక డెస్క్**



ఆంధ్రప్రభ స్మార్ట్, ఎన్టీఆర్ జిల్లా బ్యూరో :ఏపీలో భారీవర్షాలు, వరదలతో నష్టంపై మాజీ సీఎం జగన్ తన పేటీఎం బ్యాచ్తో విష ప్రచారం చేస్తున్నారని హెూంమంత్రి వంగలపూడి అనితవిమర్శించారు.ఆదివారం విజయవాడలో మీడియా మాట్లాడుతూ.. తొమ్మిదిరోజులుగా విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు జగదిగ్బంధంలో చిక్కుకోగా ప్రభుత్వం, మంత్రులు నిద్రాహారాలు మాని ప్రజలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అనుక్షణం విపత్తుపై అప్రమత్తం చేస్తూ కాలనీల్లో పర్యటిస్తూ బాధితులను పరమార్శించారని గుర్తు చేశారు.బాధితులకు ఆహారం, నీరు, పాలు అందించామని వివరించారు. అయితే వైసీపీ అధినేత జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహెూర ప్యాకెట్ కూడా ఇవ్వలేదని, బెంగళూరులో కూర్చుని పులిహెూర కబుర్లు మాత్రం చెబుతున్నారని ఆరోపించారు. పట్టుమని 20 నిమిషాలకు కూడా బాధితుల వద్ద గడపలేదని విమర్శించారు.

# నేతన్నల బకాయిల చెల్లింపు పై పద్మశాలి సంఘం హర్షం

## నేటి సభకు చేనేత కార్మికులు తరలిరండి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/రఘునాథపల్లి:**

త్రిఫ్ట్ పండ్.. నేతలకు చేయూత పథకం సెప్టెంబర్ నెలలో గడువు ముగుస్తున్న తరుణంలో బకాయిలు 90 కోట్లు విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,చేనేత అధికారులకు జనగామ జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి నేత,రాష్ట్ర నాయకులు రాపోలు నేత,మండల అధ్యక్షుడు కరిమికొండ వెంకటేశ్వర్ నేత హర్షం వెలిబుచ్చారు.ఆదివారం వారు మాట్లాడుతూ చేనేత కుటుంబాలకు చేయూత అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని,అలాగే 50 ఏళ్లు నిండి కొత్త దుర్గాసి పెట్టుకున్న చేనేత కార్మికులకు వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.సోమవారం హైదరాబాదులో జరిగే సభకు పద్మశాలి కులస్తులు చేనేత కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ,ప్రభుత్వ ఉన్నత అధికారులు వస్తున్నారని వారు తెలిపారుత్వరలో పద్మశాలి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బహిరంగ సభ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి చేనేత కార్మికుడు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని హైదరాబాద్కు వెళ్లేవారు ఉదయం రఘునాథ్ పల్లి బస్టాండ్ వద్దకు వస్తే బస్సు లో ఫ్రీగా తీసుకెళ్లడం జరుగుతుందని వారు వివరించారు.

### జనగామ ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ జనగామ కమిటీ ఆధ్వర్యంలో

# ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

మట్టి గణపతి పూజిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం అనే నినాదంతో జనగామ ప్రింట్ మీడియా డిస్ట్రిబ్యూటర్స్ జనగామ కమిటీ ఆధ్వర్యంలో జనగామ బస్టాండ్ వద్ద ఆదివారం ఉచితంగా మట్టి గణపతి ప్రతిమలు పంపిణీ చేయడం జరిగింది.అధ్యక్షుడు తాడురి సంతోష్ రాజ్,విశ్వనాధ్,శివాజీ,లక్ష్మణ్,కార్తీక్ యాకేష్,సిద్ధులు,మనోజ్ రాజు పాల్గొన్నారు.

# బాట బాగుకోసం.... అంజయ్య యాదవ్ సహకారం

### అయ్యవారిపల్లి, భీమారం గ్రామాల మధ్య నక్షబాట ఆధునీకరణ
### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సాయంతో ముండ్ల చెట్ల తొలగింపు
### హర్షం వ్యక్తం చేసిన ఇరు గ్రామాల ప్రజలు





**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

గ్రామాల మధ్య మెరుగైన రవాణా వ్యవస్థ ఉండాలనే సదుద్దేశంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాటను చదును చేసి గ్రామాల ప్రజల మెప్పును పొందారు. ఫరూఖ్ నగర్ మండలం అయ్యవారిపల్లి, భీమారం గ్రామాల మధ్య చెరువు మీదుగా ఉన్న నక్ష బాటను ఇరు గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో చదును చేసి ఆధునికరించారు. నిన్న ఈ రోజు జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను,ముళ్ళ పొదలను తొలగించి, నల్ల మట్టిని వేసి చదును చేసి వాహనాల రాకపోకలకు అనువుగా బాటను బాగు చేశారు. అధికారంలో లేనప్పటికీ ప్రజలకు మంచి చేయాలనే మంచి ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాటను బాగు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని ఇరు గ్రామాల ప్రజలు వారి పనితీరును కొనియాడుతున్నారు. గత కొన్ని రోజులుగా ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్రతరాయం కలిగిందని, ముఖ్యంగా పొలాల వద్దకు వెళ్లి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల సమస్యను గుర్తించి రోడ్డును బాగు చేయడం హర్షించదగ్గ విషయమని గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సేవలు మరువలేనివని అభిప్రాయపడ్డారు. ఫరూఖ్ నగర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి భీమారం వీరేశం, అయ్యవారిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీ రమేష్, గ్రామ అధ్యక్షుడు శివలు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో రోడ్డును బాగు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.

### బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్

# కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, నర్సింహ గౌడ్ తల్లి చనిపోవడంతో, దశదినకర్మ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులంతా మనోధైర్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్, నాయకులు జగన్ రెడ్డి, నరేష్ యాదవ్, విజయ్,రమేష్, చుక్క శ్రీను, సురేష్ గౌడ్, చక్కరి బాలయ్య, పందరి గౌడ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మార్గదర్శకులు గురువులే

### షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలి
షాద్ నగర్ రెడ్డి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు భారీ సన్మానం
హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి





**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

ఈ ప్రపంచానికి మార్గదర్శకులు గురువులేనని, గురువు లేనిదే సమాజంలో రాణించలేమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్లో షాద్ నగర్ రెడ్డి మహిళా సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, అంగన్ వాడిలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ జడ్పీటిసి విశాల్ శ్రవణ్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి రాష్ట్రపతి, శాస్త్రవేత్తలు, కలెక్టర్లు, ఇంజనీర్లు ఎంతోమంది ఎదిగిన వారు ఉన్నారని గుర్తు చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్స్ స్వీకరించిన వారికి అభినందనలు తెలియజేశారు. మిగితా టీచర్లు వీరిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసి వారు ఎంచుకున్న రంగంలో రాణించేలా టీచర్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. సామాజిక రుగ్మతలను పారద్రోల విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు అరుంధతి, మదన్ మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పి వెంకట రామిరెడ్డి, రవీందర్ రెడ్డి,సురేష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దామోదర రెడ్డి లక్ష్మి రెడ్డి, ఉమ రెడ్డి, మంజుల రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### అనారోగ్యంతో మరణించిన వ్యక్తి కుటుంబానికి

# ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి...

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



రాజాపూర్ మండలంలో చోక్కంపేట్ గ్రామనికి చెందిన జమాల్పూర్ పెద్ద ఖాసిం(83) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత లిచించోడ్ అభిమన్యు రెడ్డి,అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు,5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కుత్నేపల్లి మాజీ సర్పంచ్ సేవ్యానాయక్, మాజీ కో ఆప్షన్ అజీమోద్దీన్, మాజీ వార్డ్ మేంబెర్స్ మంచాల జ్యోతి, మంచాల నర్సింహులు, బోయ రాజు, అభిమన్యు యువసేన నాయకులు మంచాల మల్లేష్, ఎంఆర్పిఎస్ మండల్ అధ్యక్షులు నరిగే యాదయ్య, ఆవులమంద యాదగిరి, అజీమ్, బోయ రాజు, బోయ వీరస్వామి, మైబు, నర్సింహా, నరేష్, చాకలి మల్లేష్, సురేష్, ఇబ్రహీం గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగ 'తీజ్'

### ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి
### కేశంపేట మండలం దేవుని గుడి తండాలో తీజ్ వేడుకలు
### హాజరైన పలువురు బీఆర్ఎస్ నాయకులు



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

బంజారా,లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది"తీజ్ పండుగ"అని ఎంతో వైభవోపేతంగా గిరిజనులు జరుపుకునే పండుగ,అన్ని వర్గాలకు ఆదర్శప్రాయమైనదని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కేశంపేట మండలం దేవుని గుడి తండాలో తీజ్ పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో పాటు ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు రాంబాల్ నాయక్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, ఇప్పలపల్లి తాజా మాజీ సర్పంచ్ ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, భద్రునాయక్, నోకియా నాయక్, హటియా నాయక్, రామస్వామి, శ్రీరాములు, శీను తదితరులు పాల్గొన్నారు.





# పటేల్ రోడ్డులో న్యూ ఆక్వా వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

### ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే "చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**మన సాక్షి గొంతుక /సెప్టెంబర్ 08(రంగా రెడ్డి జిల్లా బ్యూరో**

షాద్ నగర్ మున్సిపల్ పటేల్ రోడ్డులో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు పటేల్ రోడ్డులో గల న్యూ ఆక్వా సెంటర్ మన్నే రవికి సంబంధించిన వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి, పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి శుభకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు చక్కని మంచినీటిని అందించాలని ప్రజల మన్ననాలు పొంది మున్ముందు గొప్ప స్థాయికి చేరాలని కోరారు.. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకళ్ల చెన్నయ్య, మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జమాల్పూర్ చందు లాల్, చందు యాదవ్, డాకం మనీష్, విష్ణు వర్ధన్ రెడ్డి, నవీన్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# వర్షానికి కూలిన ఇల్లు.దంపతులకు గాయాలు.

### బాధితులకు తక్షణసాయంగా బియ్యాన్ని అందజేసిన ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్.





**మన సాక్షి గొంతుక/రంగారెడ్డి( తలకొండపల్లి )**

:బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని నంద్యాల చూస్తామని అన్నారు బీజేవైఎం.కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్. గత రెండు మూడు రోజుల నుంచి కురిసిన భారీ వర్షానికి తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పోతుగంటి చెన్నమ్మ, యాదయ్యలకు సంబంధించిన ఇల్లు కూలి,వారికి తీవ్ర గాయాలు కావడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్, తన మిత్రభిప్రాంతంతో కలిసి ఆదివారం దర్శించారు. ఈ విషయాన్ని సీనియర్ నాయకులు,బిజెపి కల్వకుర్తి పోరాట నాయకులు తల్లోజి ఆచారి కి చరవాణి ద్వారా సమాచారం అందించారు.ఆయన పిలుపుమేరకు గాను, తక్షణ ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యాన్ని యాదయ్య చెన్నమ్మ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,మండల తహసిల్దార్ ద్వారా సమాచారాన్ని ప్రభుత్వం అందించి,ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి చేరేలా చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. పద్మ అనిల్ ముదిరాజ్ తో పాటు సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య, యువ నాయకులు నూకం రమేష్, పద్మ గణేష్,వికాస్,నరేష్,రాజు,వెంకటేష్, మహేందర్,శేఖర్,మధు ఉన్నారు.

# చాకలి ఐలమ్మ 39వ వర్ధంతికి ఆహ్వానించిన రజక సంఘం గ్రామ మండల కమిటీ నాయకులు

**మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 8**



హనుమకొండ ఎమ్మెల్యే గారి నివాసంలో.. 10/9/2024 చాకలి ఐలమ్మ 39 వర్ధంతికి స్టేషన్ ఘన్పూర్ ఎం ఎల్ ఏ గౌరవనీయులు శ్రీ కడియం శ్రీహరి గారిని, ఎం పి గౌరవ శ్రీమతి శ్రీ కడియం కావ్య గారిని. ఆహ్వానించిన లింగాలగణపురం రజక సంఘం మండల కమిటీ.లింగాలగణపురం రజక సంఘం మండల అధ్యక్షులు దీకొండ రాజు, ఏదునూరి వీరన్న రాష్ట్ర సహాయ కార్యదర్శి,ఏదునూరి నడిపి వీరయ్య లింగాల గణపురం గ్రామ కుల పెద్దమనిషి ఆధ్వర్యంలో. చెన్నూరు లింగరాజు, దేవరకొండ శంకరయ్య, దోర్బాయ్ అంజయ్య, ఏదునూరి అంజయ్య , ఏదునూరి శ్రీశైలం,ఏదునూరి నాగరాజు, పాశం పాపయ్య గుమ్మడవెల్లి ఎదునూరి కృష్ణ, ఎదునూరి బిక్షపతి, దేవరకొండ భద్రయ్య, దీకొండ సోమన్న పటేల్ గూడెం తదితరులు పాల్గొన్నారు.

# సర్వ విఘ్నాలను తొలగించు సిద్ధి గణనాథా

### ఆల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు

**మన సాక్షి గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**



సిద్ది గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని ఆల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అన్నారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్ అంబేద్కర్ కాలనీలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణేష్ మండపంలో యూత్ సభ్యులు మొదటి రోజు పూజ ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్ మధుసూదన్ గౌడ్, యూత్ సభ్యులు కొండారెడ్డి సుమన్, శ్రీను,పృద్వి గౌడ్, వంశి గౌడ్, వినయ్,విష్ణు,సురేష్, ప్రశాంత్,శివ,శివం, సాయి,హనీ,తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన యూత్ కాంగ్రెస్

**మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 8**



జనగామ జిల్లా లింగాల గణపురం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన మెంతన అంజయ్య ,ఇటీవల అనారోగ్యం తో మరణించగా వారి చిత్రపటాన్ని ఇచ్చి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సహాయంగా 50%న్నర% బియ్యం అందించి కుటుంబానికి భరోసా ఇచ్చారు.అన్ని విధాలు అందుబాటులో ఉంటానని అని భరోసా ఇచ్చిన లింగాల గణపురం యూత్ కాంగ్రెస్ కంటెస్టెంట్ మండల్ యూత్ ప్రెసిడెంట్ దామెర.నవీన్ ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి యూత్ అధ్యక్షులు విష్ణు ప్రవీణ్ అనిల్ సాయి కిరణ్ సంతోష్ బాలరాజు శ్రీకాంత్ రజనీకాంత్ నందకిషోర్ నెల్లుట్ల కుడికలసాయికృష్ణ మదంశెట్టి ఉదయ్ కొలిపాక మహేష్ ఎల్ల క్రాంతి మెరిమెల్లి అఖిల్ కోడిదల అజయ్ వల్లాల రాకేష్ గుగ్గిళ్ళ అఖిల్ తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

# సొంత డబ్బులతో కుంటను మరమ్మత్తులు చేసిన గుర్క శ్రీకాంత్

**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**





రంగారెడ్డి జిల్లా కట్టాల మండలంలోని చెల్లంపల్లి గ్రామంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి చామాంచు కుంట కట్ట తెగిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న గుర్క శ్రీకాంత్, గ్రామస్తులతో కలిసి చెరువు యొక్క పరిసర ప్రాంతాలు పరిశీలించి వారి యొక్క సొంత నిధులతో కట్ట యొక్క మరమ్మత్తులు తాత్కాలికంగా వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నరేందర్ పెద్ద మోని శ్రీశైలం ప్రేమిరాజ్ నరేష్ గౌడ్ శ్రీరామలు బాలరాజ్ రమేష్ గ్రామ పెద్దలు

# ఘనంగా యువ నాయకుడు నవీన్ జన్మదిన వేడుకలు

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి బ్యూరో**

**రంగా రెడ్డి జిల్లా కేశం పెట్**

మండలం సంగెం యువ నాయకుడు కుమ్మరి నవీన్ జన్మదినం సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేశం పెట్ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి.

# పరామర్శ

**మన సాక్షి గొంతుక ప్రతినిధి**

**బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో,కాంగ్రెస్ జిల్లా నాయకులు,ఇజ్జగిరి రాములు, మహేందర్, వారి తండ్రి ఇజ్జగిరి బాలయ్య అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట్ ,లు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆముదాల మల్లారెడ్డి, మాజీ ఎంపిటిసి అల్వాల ఎల్లయ్య, మహమ్మద్ మసూద్, కాంగ్రెస్ నాయకులు జిల్లా సందీప్, ఇజ్జగిరి పరుశురాములు, నిడిగొండ సత్తయ్య, ఇజ్జగిరి తిరుపతి, చల్ల సురేందర్ రెడ్డి, చల్ల సుధాకర్ రెడ్డి, బాల్ రాజు, ఆరేళ్ల భాస్కర్, మాజీ ఎంపీటీసీ నీలా రమేష్,తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో బీజేవైఎం ఆధ్వర్యంలో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుని దగ్గర బీజేవైఎం ఆధ్వర్యంలో యువమోర్చ నాయకుల దంపతులు పాల్గొని ప్రత్యేక పూజా నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,సంఘటన మంత్రి చంద్రశేఖర్ జి, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్, రాష్ట్ర సీనియర్ నాయకులు రామచంద్, రాష్ట్ర కార్యదర్శి మాధవి, రాష్ట్ర బిజెపి ఆఫీస్ సెక్రటరీ ఉమా శంకర్,యువమోర్చా రాష్ట్ర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నడం జరిగింది.







# అంగరంగా వైభవంగా పద్మశాలీల బోనాలు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



జనగామ జిల్లా కేంద్రం లో పద్మశాలి కులస్తులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు.దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం సంప్రదాయ పద్ధతిగా వినాయక చవితి పండగ తర్వాత నిర్వహించే పద్మశాలీ కులస్తులు అందరు ఇంటింటికీ బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లులకు మొక్కులు సమర్పించారు.ఆనవాయితీగా వస్తున్న బోనాల పండుగను అందరు ఐక్యమత్యంగా నిర్వహించారు.పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో జనగామ పోపా కార్యదర్శి మదాసు ఎల్లయ్య, %శ్రీ%జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ దూడక నవీన్, చింతకింది హరి,బూరెల వెంకటేశ్వర్లు,గడ్డం రమేష్,మాదాసు శ్రీకాంత్, ప్రభాకర్ సర్ ,వల్లల బానుచందర్,పిట్టల రవీందర్,చింతకింది నవీన్,మదాసు రాజు,అందే సోమ నర్సయ్య, అమంచ రమేష్,రాచర్ల వెంకటేష్, లోక సునీల్ సాగర్,చింతకింది సతీష్,అందే సంపత్,గర్దాసు సంతోష్,దూడక ఆంజనేయులు , మహేందర్,ప్రసాద్,పిట్టల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య ప్రమాదాన్ని తగ్గించడంలో ఫిజియోథెరపి ఉపకరిస్తుంది

**ఫిజియథెరపీ డే సందర్భంగా రుద్రమ దేవి వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (సెప్టెంబర్,8):**



గాయాలు అనారోగ్యం లేదా వైకల్యంతో ప్రభావితమైనప్పుడు కదలిక,పనితీరును పునరుద్ధరించడానికి ఫిజియోథెరపీ సహాయపడుతుందని,అనారోగ్యం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందని లయన్స్ క్లబ్ బి బాయిజ్ అధ్యక్షుడు, ఫిజియోథెరపీ వైద్యుడు డా.డి.శివశంకర్ రావు అన్నారు. సెప్టెంబర్ 8 ఫిజియోథెరపీ డే సందర్భం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ బి బాయ్స్, ఫిజియోథెరపీ డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కోమటి రెడ్డి సుశీలమ్మ స్మారక వృద్ధాశ్రమంలో హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డా.శివశంకర్ రావు మాట్లాడుతూ ఇది రోగిని నేరుగా వారి స్వంత సంరక్షణలో చేర్చే సమగ్రవిధానాన్ని తీసుకుంటుందని అన్నారు.ఫిజియోథెరపీ డాక్టర్లు వృద్ధాశ్రమంలో వృద్ధులందరికీ ప్రతి ఒక్కరికి వైద్యం చేయడం జరిగింది.అలాగే ఆశ్రమంలోని వృద్ధులందరికీ ఉచితంగా డయాబెటిక్,బిపి పరీక్షలు చేసి వారికి తగిన సూచనలు చేశారు.ఈ శిబిరంలో డాక్టర్ పి.ప్రసాద్,డాక్టర్ డి.దేవేందర్,డాక్టర్ ఎన్.వసుమతి, డాక్టర్ ఎం.అనిత తదితరులు పాల్గొని వైద్య సేవలందించారు.లయన్స్ క్లబ్ బి బాయ్స్ కార్యదర్శి బాలకృష్ణ,పూర్వ అధ్యక్షులు బుక్కబాల భరద్వాజ్, రీజియన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్,రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ బాధ్యులు దేవేందర్, వృద్ధాశ్రమం బాధ్యులు టి.లక్ష్మణ్ ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఫిజియోథెరపిస్టు డే సందర్భం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ బి బాయ్స్ పక్షాన ఈ రోజు శిబిరంలో పాల్గొని సేవలందించిన ఫిజియోథెరపీ డాక్టర్లను ఘనంగా సన్మానించారు.



# నాటి గురువులతో పూర్వ విద్యార్థులు

**ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి జనగామ రూరల్:**



రఘునాథపల్లి మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ లో ఉన్న జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 2003-2004 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 20 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీచర్స్ 20 సంవత్సరాల తరువాత తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఇదే విధంగా గత చాలా సంవత్సరాలుగా చదువుకున్న విద్యార్థులందరికీ తమవంతుగా గురువులను గౌరవించి కృతజ్ఞతవందనములు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థులు గిరి, సంపత్ , ధర్మేంద్ర,పావని,శ్రీలత,సమతా, మయూరి , వేణు తదితరులు గురువులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ మరియు అనిత, అరుణ, ఇందిర, మయూరి,ప్రవళిక,పావని, రజిని, రజిత, రాజేశ్వరి, సమత, శ్రీలత,స్వప్న, గిరి ,ధర్మేంద్ర, సంపత్ , వేణు, రాజశేఖర్ , సుందర్ , కొమురవెల్లి, సురేష్ , కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి శుభాకాంక్షలు

## ఎంపి డా.కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/హన్మకొండ:**

ప్రజాకవి,స్వాతంత్ర సమరయోధుడు, పద్మ విభూషణ్ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ అచ్చ తెలుగుదనానికి యాసకు సేవలు చేసి కలాన్ని అక్షర అణ్వస్త్రంగా వాడిన భాషాభిమాని కాళోజీ నారాయణరావు అని అభివర్ణించారు.కాళోజీ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ భాషా దినోత్సవం జరుపుకోవడం ఆనందదాయకమని,తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నిరంతరం తెలంగాణ కోసం పరితపించిన కాళోజీ మానవీయ విలువలను చాటారని కొనియాడారు.మానవతే కేంద్రంగా కవిత్వాన్ని రాసి ప్రపంచవ్యాప్తం చేశారన్నారు.పుట్టుక నీది చావు నీది బతుకంతా దేశానిది అని మనిషి ధర్మాన్ని ఎలుగెత్తి చాటిన మానవతావాది అని జాతి ఉషస్సు, తెలంగాణ తేజస్సు,ప్రజా కవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు యాదిలో చిరస్మరణీయంగా నిలిచిపోయాయన్నారు.కాళోజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని వారి స్ఫూర్తిని కొనసాగించాలన్నారు.కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా మరోసారి నమస్సుమాంజులు తెలిపారు.

# ఐ వి ఎఫ్ ఆధ్వర్యంలో 2018 మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా ఆధ్వర్యంలో 2018 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడు బిజ్జలా నవీన్ కుమార్,జనగామ జిల్లా అడిషనల్ కలెక్టర్ పింకేష్ కుమార్, ఏసీపీ పార్థసారథి,సీఐ దామోదర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య,ఛాంబర్ గౌరవ అధ్యక్షులు పజ్జూరి గోపయ్య,రైస్ మిల్లర్ రిజర్వేషన్ అధ్యక్షులు పజ్జూరి జయహరి,జనగామ పట్టణ అధ్యక్షులు రామిని శివుడు,శర్విరాల ఉపేందర్,నాళ్ల మధు,తాడూరి సంతోష్ రాజ్ రామిని శ్రీనివాస్,గట్టు శ్రీనివాస్ మరియాల లక్ష్మణ్ తుడుపునూరు చంద్రశేఖర్ వంగపల్లి చంద్రశేఖర్ బుస లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**జనగామ పట్టణంలోని పరజ్యోతి కల్కి భగవాన్ ఆలయంలో ప్రతి ఆదివారము అన్నదానము మరియు ప్రతి అమావాస్య అన్నదానము గత 62 వారాలుగా నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా ఆదివారము మహంకాళి అయోధ్య గారి జ్ఞాపకార్థము వారి కుమారులు మరియు వారి కుటుంబ సభ్యులు అన్నదానము (అన్న ప్రసాదం) వితరణ నిర్వహించారు.**



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ టౌన్:**